ప్రశ్న: హిందూత్వములో రక్షకుడు ఉన్నాడా? ఉన్నట్లైతే ఆయన ఏ విధంగా రక్షకుడుగా పనిచేయును?

జవాబు: ఈ ప్రశ్నకు నా మొదటి స్పందన ఏమిటంటే, తప్పకుండా, హిందూత్వములో ఒక్క రక్షకుడేకాదు, ఒకరు ఊహించలేనంతగా చాలమంది రక్షకులున్నారు. కాని ప్రశ్న ఏమిటంటే, హిందూత్వమునకు రక్షకుడు అనే పదముయొక్క అర్థము ఏమైయుండవచ్చును? ఒక మతములో ఒక వ్యక్తి ఎప్పుడైననూ " రక్షకుడు " గూర్చి మాట్లాడినపుడు " రక్షణ " అంటే ఏమిటో అనే దాని మీద చాల స్పష్టంగా ఉండవలసిన అవసరమున్నది. ఒక వ్యక్తి దేనినుండి రక్షించబడినాడు, రక్షకుడు ఆ రక్షణ కొరకు ఏవిధంగా రక్షణ కల్పించాడు మరియు ఆ రక్షించబడుటయొక్క తుది ఫలితము ఏమిటి.

హిందూత్వములో రక్షణయొక్క స్వభావము ఈ లోకములో మన ప్రకృతి సంబంధమైన ఉనికినుండి తప్పించుకొనిపోవడంతో ముడిపడియున్నది. సాధారణంగా మానవులందరు అంతులేని మానవ మరియు జంతువుల జన్మ చక్రములో చిక్కుబడిపోయారని హిందూత్వము బోధించుచున్నది. మనము జీవించినంతకాలము కర్మను చేస్తూనే ఉంటాము మరియు మనము కర్మను చేసినంతకాలము ఒక జన్మనుండి మరియొక జన్మకు వెళ్తూనే ఉంటాము. ఇది తప్పించుకొనుటకు వీలుకానిదిగా కన్పించే ఒక విష వలయము. అయిననూ, బాధలననుభవించే ఈ వలయమునుండి విడుదల(మోక్షము) పొందుటకు వీలుకలుగుతుందని హిందూత్వము బోధించుచున్నది. హిందూత్వము ఎన్నో విధములైన నమ్మకములను మరియు ఆచారములను అనుమతించిననూ, ఇవ్వబడిన అనేక మార్గాలలో ఒకదానిని ఒక వ్యక్తి మత నియమముగాగాని ఆధ్యాత్మికానుభవము ద్వారాగాని క్రమశిక్షణతో ఆచరించినట్లైన క్రమముగా ఈ ఉనికియొక్క సంకెళ్ళను తెంచుకొనగలడు. హిందూత్వముయొక్క ప్రాథమిక బోధలను " ధర్మ " అని పిలిచెదము. " ధర్మ " అక్షరాల " మార్గము " అని తర్జుమా చేయబడవచ్చును మరియు అది హిందూత్వములో రక్షణ మార్గమును చూపించును. మరి సాధారణమైన రీతిలో ఇది దాని పరిపూర్ణ స్వభావములో హిందూత్వముయొక్క మతము మరియు సంస్కృతిగా అనుకొనవచ్చును.

ఇప్పుడు నేను పిలుచుచున్న హిందూత్వములోని " మొదటి దశ "కు చెందిన రక్షకులను చూచెదము. వీరు వివిధ సమయములలో హిందూత్వములోని ధర్మను కాపాడుటకు అనేక గొప్ప సాహసకృత్యములు చేసిన దేవుళ్ళు మరియు ఇతర జీవులు. ప్రత్యేకముగా ఈ విశ్వములో ధర్మమునకు ప్రత్యక్ష బెదిరింపు ఉన్నప్పుడెల్లా భౌతిక ఆకారములో ఈ భూమి మీదికి వచ్చిన విష్ణు దేవుని విషయములో ఇది సత్యము. సాంప్రదాయరీతిగా, ప్రసిద్ధిగాంచిన రూపములైన కృష్ణ మరియు రామలతో కలిసి పదిమంది రక్షకులు(అవతారములు) ఉన్నట్లు చెప్పబడింది.

రామ మరియు కృష్ణలంత ప్రసిద్ధిగాంచని అవతారములలో ఒకడైన విష్ణువును చూపించుచూ ఈ రక్షకులు ఎట్లా పనిచేస్తారో ఉదాహరణలతో వివరించెదను. ఈ కథ ప్రకారము, గతించిన యుగంలో బలి అనే రాక్షసుడు ఈ విశ్వమును తన ఆధీనములోనికి తీసకొనిన సమయమున్నది. తిరిగి ఈ విశ్వమును స్వాధీనము చేసికొనుటకు విష్ణువు ఒక మరుగుజ్జు ఆకారములో బలిని ఎదుర్కొన్నాడు. వామన పేరుగల ఈ మరుగుజ్జు, బలితో ఒక ఒడంబడికను ప్రతిపాదించినాడు. వామన మూడు అడుగులు వేసి అతడు అంగలు వేసిన ప్రదేశమునంతటిని అధికారపూర్వకంగా ఆక్రమించుకొనుటకు అనుమతించాలి; మిగిలినదంతయూ బలికే చెందుతుంది. బలి రాక్షసుడు అతనియెదుట దయనీయమైన కాళ్ళను కల్గిన ఆ మరుగుజ్జును చూస్తూ సంతోషముతో ఆ ప్రతిపాదనను అంగీకరించెను. కావున వామన ఆకారములో విష్ణువు మూడు అడుగులు వేసెను. తన దివ్యశక్తిని ఉపయోగించి, అతని మొదటి అడుగుతో భూమినంతటిని ఆక్రమించెను; అతని రెండవ అడుగుతో గాలినంతటిని ఆక్రమించెను; మరియు అతని మూడవ అడుగుతో ఆకాశమునంతయూ ఆక్రమించెను. ఆ విధంగా వామన-విష్ణువు సర్వజగత్తును తిరిగి సంపాదించెను; రాక్షసుడు ఓడించబడెను; ధర్మము కాపాడబడెను. హిందూ పురాణము చెడును ఓడించి మంచిని సంరక్షించే రక్షకులుగా పనిచేసిన దేవుళ్ళను కల్గిన ఇటువంటి అనేక కథలను కల్గియున్నది. కాని నేను ఈ రూపములను " మొదటి దశ " రక్షకులు అని ఒక కారణముచేత పిలిచితిని. మానవ జీవులు సత్యమును మరియు నీతిని అనుసరించి

జీవించులాగున వారు ఈ లోకమును రాక్షసులనుండి రక్షించి, ధర్మాన్ని సంరక్షించినప్పటికిని వీరు ప్రత్యక్షంగా మానవ జీవులకు రక్షకులుగా పనిచేయలేదు. వారి వ్యక్తిగత మోక్షకు సంబంధించినంతవరకు వ్యక్తులకు ఏ విధమైన ప్రత్యక్ష సహాయమునందించలేదు.

మానవులకు వారి రక్షణలో నిజముగా సహాయముచేయు జీవులను నేను " రెండవ దశ " రక్షకులుగా పిలుచుచున్నాను. వాస్తవానికి, కొన్ని కథలలో " మొదటి దశ " రక్షకులుగా పనిచేయు అవతారములలో కొంతమంది "రెండవ దశ" రక్షకులుగా కూడ ప్రసిద్ధిచెందినారు. " రెండవ దశ " రక్షకులు లోకాన్ని రక్షించుటయేకాక, వారి సేవకు సమర్పించుకొన్న ఏ వ్యక్తినైననూ వారు విమోచించెదరు.

" రెండవ దశ " రక్షకులు హిందూ భక్తి సమాజములోని ఆరాధనయొక్క కేంద్రమైయున్నారు. అది ఒక వ్యక్తియొక్క ప్రేమాపూరితమైన భక్తిని నొక్కిచెప్పే వారి అత్యున్నత దేవతయై హిందూత్వములోని ఏ రూపమైననూ - శివ, విష్ణు, కాళి లేక ఏ యితర దేవతయైననూ కావచ్చును. ఈ సందర్భములో అందరు దేవుళ్ళు రక్షకులు కారు కాని కొందరు మాత్రమే. మన మనసులకు స్పష్టముగా కనబడేవారు విష్ణుయొక్క అవతారములలో ఇద్దరైన రామ మరియు కృష్ణ. ఈసారి, ఉదాహరణకి కృష్ణమీద నా దృష్టిని కేంద్రీకరించెదను. మొదటిగా, కృష్ణ కూడ " మొదటి దశ " రక్షకుడు. అతడు లోకాన్ని అపవిత్రపరచే కంస అని పిలువబడే రాక్షసుని ఏ విధంగా ఓడించి నిజమైన ధర్మాన్ని స్థాపించాడో ఒక కథలోనున్నది. కాని రెండవదిగా, భగవద్ గీతలో చూపించబడిన విధంగా కృష్ణ ఉదాహరణరీతిగా " రెండవ దశ " రక్షకుడు. ఈ రెండవ విషయములో, అర్జునుడు తన జీవమంతటితో కృష్ణుని ఆరాధించినట్లైన, కృష్ణుడు అతని కర్మయంతటి గురించి జాగ్రత్తవహించి అతని ప్రస్తుత ఉనికియొక్క నిరంకుశత్వమునుండి అతనికి విడుదల కలుగజేస్తానని కృష్ణుడు యుద్ధవీరుడైన అర్జునునికి బోధించును. వేరే విధంగా చెప్పవలెనంటే, కృష్ణునికి సంపూర్ణ భక్తి చూపిన, కృష్ణునునికిగల దయ మరియు శక్తివలన అది అతని రక్షణకు దారి తీస్తుంది; ఈ విధంగా మానవ జీవులందరికి అనుగ్రహించిన ఈ రక్షకుని పాత్రను

అర్జునుని విషయములో వహిస్తాడు.

కావున, హిందూత్వములో విశ్వమును(" మొదటి దశ ") రక్షించే అవతారములు మరియు వ్యక్తులను(" రెండవ దశ ") రక్షించే అవతారములు అనే అర్థమునిచ్చే రక్షణతత్వము కల్గిన భావన ఉన్నది. మొదటి రకానికి చెందినది ధర్మం, రక్షణమార్గాన్ని సంరక్షించుటలో సహాయపడును, రెండవది ధర్మం విషయంలో సహాయమునందించును.

ఈ రక్షకులు పనిచేసినారని చెప్పబడిన సందర్భమును గుర్తించడం ముఖ్యమైనది. పైన చెప్పబడినరీతిగా, హిందూ ఆలోచనలో మానవ జీవులకుగల ముఖ్య సమస్య ఏమిటంటే ఈ లోకములో(మాయ) మానవ జీవిగ ఉండడం మరియు అవతారములెత్తే జన్మ చక్రములోని అతని ఉనికినుండి ఒక వ్యక్తికి విడుదలను కల్గించుటలో సహాయకులౌతారు. కాని మానవ జీవులు ఎదుర్కనే ముఖ్యమైన సమస్య అది కానియెడల మరి ఏమిటి? ఈ పరిమిత సృష్టిలో పరిమిత జీవులుగా జీవిస్తున్నామనే వాస్తవమును మానవ జీవులమైన మనము ఎదుర్కొంటున్నామనేది బాధపెట్టే క్లిష్ట పరిస్థితియా లేక దానికంటె ఎక్కువ గూఢమైన అర్థాన్ని కలిగియున్నదా? మనలో అంతర్గతంగా ఉన్నటువంటి మనము వ్యక్తిగతంగా ఆత్మీయంగా చెడిపోయామనేది మనము ఉన్న వాస్తవ విషమ పరిస్థితి అయితే ఎట్లా? ఈ విషయంలో హిందూత్వములో రక్షణకర్త అనే యోచనవలన ఏమి ప్రయోజనములేదు. క్రైస్తవ్యము బోధించుచున్నట్లు మానవ జీవిగా నా సమస్య అదే అయితే, నాకు పాప స్వభావమున్నది, అందువలన ధర్మాన్ని పాటించుటవలన లేక కృష్ణుని దయమీద ఆధారపడుటవలన నాకేమి మంచి జరగదు. నేను ధర్మానికి ప్రవర్తనా నియమావళి ప్రకారము జాగ్రత్తగా విధేయత చూపినా, భగవద్ గీత బోధించినట్లు నా మనస్ఫూర్తిగా కష్ట-యాగ చేసినప్పటికిని, దినాంతమునకు మునుపటివలెనె నేను పాపిగానే ఉంటాను ఎందుకనగా కృష్ణగాని రక్షకుని అవతారములలో ఎవరైనాగాని నన్ను నా పాపములనుండి విమచించుటకు ఏమియునూ చేయలేదు.

క్రైస్తవ్యములోనున్న రక్షణకర్త అనే భావన చాల వ్యత్యాసముగలది.

నిశ్చయంగా, క్రీస్తు సిలువమీద మరణించినపుడు చెడును ఓడించెను, కాని ఆయన ప్రజలను తన మార్గమునను సరించుటకు ప్రోత్సహించుటేకాక మన పాపఫలితముగా మన స్థానములో యేసు మరణించి మనలను దేవునితో సమాధానపరచెను. యేసుక్రీస్తు క్రైస్తవులచే రక్షకుడు అని పిలువబడుచున్నాడు ఎందుకనగా ఆయన వారిని రక్షించెను. మానవ జీవులమైన మనకు అతి ముఖ్యమైన ప్రాథమిక సమస్య ఏమిటంటే మనము పాపులము మరియు పాపఫలితముగా దేవునినుండి వేరుచేయబడినవారము. క్రీస్తు ఆ ఖాళీని పూరించెను. ఆయన మననుండి కోరేదెల్లా మనము ఆయన అనుగ్రహించే విమోచనమును విశ్వాసము ద్వారా అంగీకరించుటయే.

గెర్హార్డ్ హోల్బర్గ్.